





తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ






తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 113 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శనివారం- 21 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు':ఎవీజ మేనిఫెస్టోను విడుదల చేసిన మమతా బెనర్జీ




- బంగాల్ ఎన్నికలు 2026
- టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!

ఢిల్లీ : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ మేనిఫెస్టోను సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. 'బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు' శీర్షికన ఈ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను రూపొందించారు. ఈసందర్భంగా శుక్రవారం కోల్‌కతాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మేనిఫెస్టో ప్రజా కేంద్రకంగా ఉంటుందని ప్రకటించారు. బంగాల్‌లోకి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవడం, బంగాల్ ఉనికిని కాపాడటం తమ పార్టీ లక్ష్యాలని ఆమె వెల్లడించారు. బంగాల్ ఎన్నికల తర్వాత నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్ఆర్‌సీ), జన గణన పేర్లతో ప్రజల పౌరసత్వాలను లాక్కునే యత్నాన్ని

## రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు

# రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన

- కృష్ణా జిల్లాకు 3 గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో తేలికపాటి ఈదురుగాలుల ప్రభావం



ఢిల్లీ : పశ్చిమ బంగాళాఖాతం, సమీప ఉత్తరాంధ్ర సహా గంగాపరివాహక, బంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో కొనసాగుతుందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. దీని ప్రభావంతో 24 గంటల్లో ఉత్తరాంధ్రలోని చాలా ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమలో కొన్ని జిల్లాల్లో జల్లులు, కృష్ణా, గుంటూరు , బాపట్ల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండగా 30 కి.మీ. నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాస్ సూచించారు. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు. రైతులకు బాసటగా నిలుస్తాం: తిరుపతి జిల్లా చంద్రగిరి గ్రామీణ ప్రాంతాల్లో మిగతా..2లో

## అధికార మార్పునకు

# కేరళ ప్రజలు సిద్ధం

## ఎన్నికల వేళ రాహుల్ గాంధీ

- త్వరలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు
- రాష్ట్ర ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పోస్ట్
- అధికార మార్పునకు కేరళ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యలు



ఢిల్లీ : మరికొద్ది రోజుల్లో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళ ప్రజలు అధికార మార్పునకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా..2లో

## బీఆర్ఎస్ లాగా చేసి ఉంటే బడ్జెట్ రూ.3,30 కోట్లు దాటేది..



- తెలంగాణ బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని, ఉద్యోగులకు రూ.కోటి బీమా కల్పిస్తూ వాస్తవ అంచనాలతో బడ్జెట్ రూపొందించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.
- రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా బీమా సౌకర్యం కల్పించామని చెప్పారు.

హైదరాబాద్ : మాది పీపుల్స్ సెంట్రిక్ బడ్జెట్ అని ప్రజలే కేంద్రంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని

## ఇకపై టెన్త్ పరీక్షలు ఉండవు.. విద్యావిధానంపై

# సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



- రాష్ట్ర విద్యావిధానంలో కీలక మార్పులు చేయబోతున్నామని, పదో తరగతి పరీక్షలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- మాది వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బడ్జెట్ అని అన్న సీఎం బడ్జెట్‌కు వ్యతిరేకంగా చెవిలో పువ్వులు పెట్టుకుని అసెంబ్లీ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ నేతల తీరుపై సీఎం సెటైర్లు వేశారు.
- విద్యావ్యవస్థలో మార్పులపై కమిటీ అధ్యయనం చేస్తోందని, విద్యావ్యవస్థలో మార్పులపై ఎడ్యుకేషన్ కమిషన్ నివేదికే ఫైనల్ కాదన్నారు

హైదరాబాద్: విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకురాబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో +2 విధానం అమలులో ఉందని, జాతీయ స్థాయి అధ్యనం తర్వాత రాష్ట్రంలోను విద్యావ్యవస్థలో మార్పులు చేయబోతున్నామని చెప్పారు. ఇకపై గూజ బోర్డు లేనట్టేనని పదోతరగతి పరీక్షలు ఉండబోవన్నారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. విద్యావ్యవస్థలో మార్పులపై కమిటీ అధ్యయనం చేస్తోందని, విద్యావ్యవస్థలో మార్పులపై ఎడ్యుకేషన్ కమిషన్ నివేదికే ఫైనల్ కాదన్నారు. మాది వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బడ్జెట్ అని అన్న సీఎం బడ్జెట్‌కు వ్యతిరేకంగా చెవిలో పువ్వులు పెట్టుకుని అసెంబ్లీ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ నేతల తీరుపై సీఎం సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతల చెవిలో పువ్వులు కాదు వంగబెట్టి వీపుపై బండలు కట్టాలన్నారు. కేసీఆర్ బయటకి రాకుండా గృహ నిర్బంధం చేశారని, తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. మిగతా..2లో

## అంకెల ఆర్భాటాలు..

# కేటాయింపుల ప్రగల్భాలే

- తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.
- అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగిందేమీ లేదని వ్యాఖ్యలు చేశారు.



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బడ్జెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బడ్జెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు మిగతా..2లో

## ఏపీ మద్యం కేసు.. ముప్పిడి అవినాశ్ రెడ్డికి రెగ్యులర్

# బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు



ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఏ7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు భారీ ఊరటను కల్పించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్ లో ఉన్న ఆయనను ఇప్పటికే సిట్ మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించింది. ఈ విచారణలో ఆయన పలు విషయాలను వెల్లడించినట్టు సమాచారం. ఈ కేసులో ముప్పిడి అవినాశ్ రెడ్డి నగదు బదిలీలు, ఆర్థిక నియంత్రణలో కీలక పాత్ర పోషించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మద్యం కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

## అంతా బోగస్... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు.

బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు.


ఢిల్లీ : బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని అన్నారు. మిగతా..2లో

# ఆరు గ్యారెంటీలకు తగ్గిన బడ్జెట్.

- ★ 3.24 లక్షల కోట్లు.. వృద్ధి రేటు 10.7%
- ★ డ్వాక్రా మహిళలకు రూ.2,500 కోట్ల వడ్డీలేని రుణాలు.
- ★ ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయింపు.
- ★ ఆరు గ్యారెంటీలకు తగ్గిన బడ్జెట్.
- ★ రోడ్లు, యువతకు భారీ కేటాయింపులు.
- ★ ఆర్థిక శాఖకు భారీ కేటాయింపులు
- ★ గిరిజనులకు రూ.12,600 కోట్లు.

హైదరాబాద్ మార్చి 20 (వార్త నిర్భయం డెస్క్)





తెలంగాణ అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ వృద్ధి రేటు 10.7%తో జాతీయ వృద్ధి రేటు కంటే 2.7% అధికంగా ఉందని, తలసరి ఆదాయం రూ.4,18,000 చేరిందని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధి రేటు తగ్గుతున్నా తెలంగాణ పెరగడం శుభసూచకమని, తెలంగాణ ఆచరిస్తున్న విధానాలు అభివృద్ధికి తోడ్పడుతున్నాయని కొనియాడారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా ఉన్నట్లు వివరించారు.

**ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయింపు.**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో రూ.3,24,234 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్లు కేటాయించారు. రైతు భరోసాకు రూ.18,000 కోట్లు, చేయూతకు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5,500 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు రూ.3,500 కోట్లు, గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్)కి రూ.2,080 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీకి రూ.1,143 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద గ్యా+ సబ్సిడీకి రూ.723 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**రోడ్లు, యువతకు భారీ కేటాయింపులు.**

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో పంచాయతీరాజ్ రోడ్లకు రూ.2,062 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు రూ.6,416 కోట్లు, హ్యామ్ రోడ్లకు రూ.3,053 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.1,525 కోట్లు కేటాయించారు. రాజీవ్ యువ వికాసానికి రూ.5,800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి రూ.5,000 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ ద్వారా రోడ్ల నిర్మాణం, యువత అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ఆర్థిక శాఖకు భారీ కేటాయింపులు**

అసెంబ్లీ బడ్జెట్.. ఆర్థిక శాఖకు భారీ కేటాయింపులు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను

## నాడు పాదయాత్రలో లోకేశ్ మాట... నేడు జాబ్ క్యాలెండర్‌తో బాట




- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.
- యువతకు 2.3 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, వారిని నిలువునా వంచించారని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

అమరావతి : నాడు పాదయాత్రలో యువతకు ఇచ్చిన మాట ప్రకారం, నేడు జాబ్ క్యాలెండర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బాటలు వేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,

మొదటి పేజి తరువాయి

## ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం పెట్రోల్, డీజిల్ పై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

ప్రోత్సహించడం ద్వారా ఇంధన భద్రతను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ సరఫరా వ్యవస్థను సమీక్షిస్తూ... గ్రామీణ, గిరిజన ప్రాంతాలతో పాటు విద్యా సంస్థలు, ఆలయాలకు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమావేశంలో, రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై కూడా ఆయన వరుసగా రెండో రోజూ సమీక్ష నిర్వహించారు. భారీ గాలులు, వడగళ్లతో కూడిన వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టం వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలు దెబ్బతిన్నాయని, దీని విలువ సుమారు రూ.40 కోట్లుగా ఉంటుందని తెలిపారు. అలాగే, 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, నిమ్మ, నారింజ వంటి ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ఈ నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా రూ.62 కోట్లకు పైగా పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు నివేదించారు.

## ఇది నిరుద్యోగులను వంచించడమే..
# చంద్రబాబుది పచ్చి మోసం

నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఇకపై టెన్త్ పరీక్షలు ఉండవు.. విద్యావిధానంపై
# సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
### అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం మాట్లారంటే..

### బీఆర్ఎస్ ట్రాప్‌లో గాంధీ మనువడు:

ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని సీఎం స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో నన్ను విచారణకి రమ్మని నోటీసు ఇస్తే వెళ్తానన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం మా ప్రణాళిక మాకు ఉందని చెప్పారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదన్నారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి మేం వ్యతిరేకం అని చెప్పారు. మూసీ విషయంలో ఆగేది లేదని నష్టపోయిన వారికి ఎలా ఆదుకోవాలో ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటామని చెప్పారు. ఢిల్లీకి ఎన్ని సార్లు వెళ్ళానో లెక్క పెట్టిన వాళ్లు నేను ఎన్ని నిధులు తెచ్చానో లెక్కపెట్టాలన్నారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడే గాంధీ మనువడు బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డాడని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టు క్లిన్ చిట్ ఇచ్చిందని హరీశ్ రావు అసత్య ప్రచారం చేసుకుంటున్నారు. పంజాగుట్టలో ప్రైవేట్ కేసులో క్లీన్ చిట్ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 6 వేల ఫోన్లు ట్యాప్ చేశారని 2014 జూన్ 2 నుంచి ఇప్పటి వరకు కేటీఆర్, హరీశ్ రావు ఏ విచారణ కోరినా అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

పెళ్లికి పిలవలేదని అలిగిన బుజ్జి అభిమాని.. ఇంటికి పిలిచి 'స్పెషల్ ట్రీట్' ఇచ్చిన విజయ్-రష్మిక!

### బీజేపీ స్పందించదెందుకు?:

డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే బీజేపీ స్పందించడం లేదని బీఆర్ఎస్ వాళ్ళని తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. నన్ను ముఖ్యమంత్రిగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు చెప్పారు. జీవన్ రెడ్డి అంశాన్ని పీసీసీ చీఫ్ చూసుకుంటుందన్నారు. ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వానిదని తానికి రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదన్నారు.

## అంకెల ఆర్భాటాలు.. కేటాయింపుల ప్రగల్భాలే

ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బడ్జెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బడ్జెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బడ్జెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ లాగా చేసి ఉంటే బడ్జెట్ రూ.3,30 కోట్లు దాటేది..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా బీమా సౌకర్యం కల్పించామని చెప్పారు. ఉద్యోగులు అందరికీ కోటి రూపాయల బీమా కల్పించామని చెప్పారు. వాస్తవిక బడ్జెట్ కాబట్టే ఇక్కడితో ఆగామని బీఆర్ఎస్ మాదిరిగా చేసి ఉంటే బడ్జెట్ మూడు లక్షల 30 వేల కోట్ల వరకు వెళ్లేదని సెటైర్ వేశారు. అలా కాకుంటా వాస్తవ అంచనాలతో రూ.3,24,234 కోట్లతో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు.

ఆర్భాటాలకు పోలేదు:

కాగా ఇవాళ బడ్జెట్ స్పీచ్ తాము ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇచ్చామని తద్వారా అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. తాము ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రతిరూపం అని పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇస్తున్న భరోసా అన్నారు.

## ఏపీ మద్యం కేసు.. ముప్పిడి అవినాశ్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అవినాశ్ రెడ్డి జైలు నుంచి బయటకు రానున్నారు. మరోవైపు, మద్యం విక్రయాల్లో జరిగిన అక్రమాలు, సిండికేట్ల ఏర్పాటు వెనుక ఉన్న అసలు శక్తులను బయటకు తీసేందుకు సిట్ తన విచారణను మరింత వేగవంతం చేసింది.


## అంతా బోగస్... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు

బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాడు పాదయాత్రలో లోకేశ్ మాట... నేడు జాబ్ క్యాలెండర్‌తో బాట

మొదటి పేజి తరువాయి

పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగంతో అల్లాడిన యువతకు తమ కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు 2.3 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, వారిని నిలువునా వంచించారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, గ్రాడ్యుయేట్లలో 24 శాతం మందికి ఉద్యోగాలు లేవని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని గుర్తు చేశారు. ఉపాధి లేక రాష్ట్రంలో 4,100 మంది యువకులు ఆత్మహత్య చేసుకోవడానికి వైసీపీ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఎన్సీఆర్బీ నివేదికను ఉటంకిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 6,28,347 ఉద్యోగాలు కల్పించిందని పార్థసారథి గర్వంగా ప్రకటించారు. ఇప్పటికే 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, తాజాగా మరో 10,060 ఉద్యోగాలతో కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల ద్వారా 2.5 లక్షల మందికి, జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా 1,46,620 మందికి, ఐటీ, పర్యాటక రంగాల్లో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు చూపించామన్నారు. నాడు పాదయాత్రలో లోకేశ్ ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి ఏటా ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు.



అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

ఉద్యోగ కల్పనతో పాటు సంక్షేమానికి కూడా తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్నామని, ఫిబ్రవరి 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 12.5 లక్షల మంది దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని ప్రకటించారు. సిటీ, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో పూర్తి ఉచితంగా, ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేవలం 24 గంటల్లోనే రూ.45 కోట్లను ముస్లిం సోదరుల ఖాతాల్లో జమ చేశామని, పోలవరం నిర్వాసితులకు మూడు విడతల్లో రూ.1,943 కోట్ల పరిహారం అందించామని చెప్పారు. "మీసాలు తిప్పి, తొడలు కొట్టినంత మాత్రాన పనులు కావు, చిత్తశుద్ధి ఉండాలి" అని వైసీపీ నేతలకు చురకలు అంటించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ గత ఏడాది 16,000 మంది టీచర్లను నియమించామని, తాజా క్యాలెండర్‌లో 1,500 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నామని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

జగన్‌ది హిందూ ధర్మ పరిరక్షణ కాదు.. భక్షణ: బుచ్చి రాంప్రసాద్

అనంతరం ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా దేవాలయాలపై దాడులు చేయించి, హిందూ మనోభావాలను దెబ్బతీసిన జగన్, ఇప్పుడు సాక్షి పత్రికలో 'హిందూ ధర్మ పరిరక్షకుడు' అని ప్రకటనలు ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పులివెందుల యాగంలో తీర్థాన్ని కింద పారబోయడం, ప్రదక్షిణలు చేయకపోవడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 300 దేవాలయాలపై దాడులు జరిగాయని, రామతీర్థం ఘటన, అంతర్వేది రథం దహనం వంటివి ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన పాపం జగన్‌దేనని ఆరోపించారు. క్రిస్టియన్‌గా అఫిడవిట్ ఇచ్చిన వ్యక్తి, తిరుమలలో డిక్లరేషన్‌పై సంతకం చేయని వ్యక్తి హిందూ ధర్మ రక్షకుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. చేసిన తప్పులకు క్షమాపణ కోరకుండా అబద్ధపు ప్రచారాలు కొనసాగిస్తే, ప్రజలు ఇచ్చిన 11 సీట్లు కూడా సున్నాకు పడిపోవడం ఖాయమని హెచ్చరించారు.

# అధికార మార్పునకు కేరళ ప్రజలు సిద్ధం: ఎన్నికల వేళ రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో యూడీఎఫ్ (కాంగ్రెస్ కూటమి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "యూడీఎఫ్ కూటమి తరపున ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి కేరళం ప్రజల గొంతుకను, ఆకాంక్షలను, నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నారు. ఈ కూటమి అనుభవజ్ఞులైన నాయకులు, మార్పు తేవాలనే యువకుల కలయిక. నాకు కేరళం ఇల్లు. కేరళ ప్రజలు కుటుంబ సభ్యులు. కేరళ ప్రజలు నాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలకు వారికి నేను ఎంతో రుణపడి ఉంటాను. నేను ఎల్లప్పుడూ ప్రజల భాగస్వామిగా ఉంటాను. కేరళం నుంచి వస్తున్న సందేశం స్పష్టం. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు. ప్రజల మాట వినే, వారిని అర్థం చేసుకునే, నిజాయితీతో పనిచేసే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. రాబోయే యూడీఎఫ్ ప్రభుత్వంతో కలిసి ఈ అందమైన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. కేరళం గెలుస్తుంది- అందుకు యూడీఎఫ్ నాయకత్వం వహిస్తుంది."

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ**



### ఇక నుంచి ఆ విధానం పనిచేయదు : శశిథరూర్

కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకి కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విదేశాల నుంచి వచ్చే నగదు, లాటరీలు, మద్యంపై ఆధారపడేలా చేస్తోందని శశిథరూర్ ఆరోపించారు. ఇక నుంచి ఈ విధానం పనిచేయదని మండిపడ్డారు. కేరళలో జరగబోయే ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రణాళిక, ఎల్‌డీఎఫ్ పదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకత కంటే చాలా సానుకూలంగా ఉందని తెలిపారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ ప్రభుత్వం అసమర్థంగా వ్యవహరిస్తోందని శశిథరూర్ విమర్శించారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ నాటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు అయిపోతున్నాయని, ఆ తర్వాత ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం అప్పు చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో పినరయి విజయన్ ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజలకు చూపించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమా అని అడగ్గా, థరూర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. తమ పార్టీ ధ్యేయం చాలా సానుకూలమైనదని భావిస్తున్నానని తెలిపారు. అది కేరళ 2.0కి సంబంధించినదని వివరించారు. "యూడీఎఫ్ పార్టీ మేనిఫెస్టో ఇంకా వెలువడలేదు. అయితే రాష్ట్రంలో వ్యాపారాలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలనేది తాను ప్రతిపాదిస్తున్న ఐడియాల్లో ఒకటి. కేరళ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. ప్రభుత్వం చేసిన తప్పులన్నింటికీ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ వంటి ఐదు నిర్దిష్ట హామీలను ప్రజలకు ఇచ్చాం. విదేశాల నుంచి వచ్చే డబ్బు, లాటరీలు, మద్యం రాష్ట్రాన్ని నడిపిస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టే ప్రాజెక్టుల కోసం చేసే ఖర్చు కంటే అప్పుల చెల్లింపులు, వాటిపై వడ్డీలు, జీతాలు, పెన్షన్ల కోసమే కేరళ సర్కార్ ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తోంది. దేశంలో అత్యధిక పన్నులు చెల్లిస్తున్నది కేరళ వాసులే. అత్యధిక ఆస్తి పన్ను, అత్యధిక స్టాంప్ డ్యూటీ కడుతున్నారు. నా దగ్గర చాలా ఆలోచనలు ఉన్నాయి. కాంగ్రెస్-యూడీఎఫ్‌ల దగ్గర కూడా ఇంతవరకు ప్రయత్నించని కొత్త విషయాల కోసం చాలా ఐడియాలు ఉన్నాయి. "

- శశిథరూర్, కాంగ్రెస్ ఎంపీ

బీజేపీపై కీలక వ్యాఖ్యలు

త్వరలో కేరళలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒక నామమాత్రపు పార్టీగానే మిగిలిపోతుందని శశిథరూర్ జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో పోటీ ప్రధానంగా ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ఉంటుందన్నారు. "కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండదు. ఎందుకంటే అసెంబ్లీలో బీజేపీకి ప్రస్తుతం ఉన్న సీట్లు సున్నా. సున్నా నుంచి ఒకటి, రెండు లేదా మూడు సీట్లకు వెళితే వారు (బీజేపీ నేతలు) చాలా గర్వంగా, సంతోషంగా ఉంటారు. గొప్ప విజయం సాధించామని తమను తాము అభినందించుకుంటారు. బీజేపీ ప్రస్తుతం అలాంటి పరిస్థితిలోనే ఉంది" అని శశిథరూర్ పేర్కొన్నారు.


# రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు - రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన

మొదటి పేజి తరువాయి

బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు వరి, మామిడి పంటలు నష్టపోయారు. అకాల వర్షంతో రైతులు ఇబ్బంది పడ్డారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం సంబంధిత అధికారులు, రైతులు, నాయకులతో కలిసి పంటలను పరిశీలించారు. బందార్లపల్లి, రంగంపేట, కూచివారిపల్లి గ్రామాలలో అత్యధికంగా వరి పంట సుమారు డెబ్బై నుంచి ఎనభై ఎకరాల మేర నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల నుంచి వివరాలు సేకరించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు రైతులకు బాసటగా నిలుస్తున్నాయన్నారు.

### దెబ్బతిన్న పంటపొలాలు:

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో ఈదురు గాలులకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. భారీ గాలులు, వర్షాల కారణంగా జగ్గయ్యపేట మండలంలోని మొక్కజొన్న, మామిడి, మిర్చి, అరటి, బొబ్బాయి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జగ్గయ్యపేట మండలంలో గండ్రాయి, మల్కాపురం గ్రామాలలో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులతో మాట్లాడి నష్టం వివరాలను తెలుసుకున్నారు. 'నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున అందాల్సిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటాం. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులను సిద్ధం చేస్తాం. రైతులకు అండగా నిలుస్తూ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం.' - శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యే అన్నదాతల కంటతడి: నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలో కురిసిన వడగండ్ల వాన రైతులను నిలువునా ముంచింది. వరి, పత్తి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో కురిసిన అకాల




వర్షానికి సుమారు 2300 ఎకరాల్లో వరి, 350 ఎకరాల్లో పత్తి పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం రావడంతో పూర్తిగా నష్టపోయామని అన్నదాతలు కంటతడి పెట్టుకున్నారు. ప్రభుత్వమే తమకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరు గ్యారెంటీలకు తగ్గిన బడ్జెట్.

మొదటి పేజి తరువాయి

ఆర్థిక శాఖలకు రూ.60,438 కోట్లు, సాధారణ పరిపాలన శాఖకు రూ.1,190 కోట్లు, ఉన్నత విద్యకు రూ.5,443 కోట్లు, హోంశాఖకు రూ.11,907 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,747 కోట్లు, పట్టణాభివృద్ధి శాఖకు రూ.17,907 కోట్లు, ప్రణాళికా శాఖకు రూ.7,971 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.4,020 కోట్లు, మాధ్యమిక విద్యకు రూ.21,231 కోట్లు, రవాణా శాఖకు రూ.4,491 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది.

గిరిజనులకు రూ.12,600 కోట్లు: భట్టి విక్రమార్క

తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ తెగల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.12,600 కోట్లు కేటాయించింది. ఈ నిధులను 'ఇందర సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఖర్చు చేయనుంది. ఈ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపు సెట్లను అందించి, ఆరు లక్షల ఎకరాల పోడు భూముల్లో తోటల పెంపకాన్ని ప్రోత్సహించి, 2.10 లక్షల గిరిజన రైతులకు లబ్ధి చేకూర్చునున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. అచ్చంపేటలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకాన్ని అధ్యయనం చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు

డ్వాక్రా మహిళలకు రూ.2,500 కోట్ల వడ్డీలేని రుణాలు

తెలంగాణ బడ్జెట్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో



మాట్లాడుతూ, డ్వాక్రా సంఘాలకు రూ.2,500 కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు, అందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. 18 ఏళ్లు పైబడిన, 61 ఏళ్లు దాటిన మహిళలను కూడా డ్వాక్రా సంఘాల్లో చేర్చుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ ప్రకటనతో డ్వాక్రా సంఘాల్లోని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కీలక శాఖలకు భారీ కేటాయింపులు

తెలంగాణ ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి ₹3,24,234 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. ఇందులో పలు కీలక శాఖలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది. పశు సంవర్ధక శాఖకు ₹1,529 కోట్లు విద్యుత్ శాఖకు ₹21,285 కోట్లు విద్యా శాఖకు ₹26,674 కోట్లు వైద్య, ఆరోగ్య శాఖకు ₹13,679 కోట్లు కార్మిక శాఖకు ₹998 కోట్లు మహిళా శిశు సంక్షేమ శాఖకు ₹3,143 కోట్లు ఎస్సీ సంక్షేమానికి ₹11,784 కోట్లు ఎస్టీ సంక్షేమానికి ₹7,937 కోట్లు బీసీ సంక్షేమానికి ₹3,769 కోట్లు రాజీవ్ యువ వికాసానికి ₹6,000 కోట్లుగృహ నిర్మాణ శాఖకు ₹7,430 కోట్లుబడ్జెట్‌లో రాబడి వ్యయం ₹2,34,406 కోట్లు కాగా, మూలధన వ్యయం ₹47,267 కోట్లు గా నిర్ణయించారు.తదుపరి ముఖ్య శాఖల వారీగా కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి:

₹33,688 కోట్లు పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి₹23,179 కోట్లు వ్యవసాయం₹22,615 కోట్లు నీటిపారుదల ₹26,674 కోట్లు విద్య

₹21,285 కోట్లు శక్తి ₹17,907 కోట్లు పురపాలక పరిపాలన ₹13,679 కోట్లు వైద్య & ఆరోగ్యం₹12,789 కోట్లు రవాణా, రోడ్లు మరియు భవనాలు 12,511 కోట్లు బీసీ సంక్షేమం₹11,907 కోట్లు హోం శాఖ₹11,784 కోట్లు ఎస్సీ సంక్షేమం₹7,937 కోట్లు ఎస్టీ సంక్షేమం₹7,430 కోట్లు గృహనిర్మాణం 7,366 కోట్లు పౌర సరఫరాలు₹3,769 కోట్లు మైనారిటీల సంక్షేమం 3,490 కోట్లు పరిశ్రమలు₹3,143 కోట్లు మహిళా మరియు శిశు సంక్షేమం₹1,529 కోట్లు పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ 998 కోట్లు కార్మిక సంక్షేమం₹875 కోట్లు ఐటీ 258 కోట్లు చేనేత ₹1,224 కోట్లు పర్యాటకం ఇలా భారీ బడ్జెట్ ని ప్రవేశపెట్టారు

# ఇరాన్-అమెరికా.. ఎందుకోసం ఈ యుద్ధం?

ఇరాన్‌పై అమెరికా యుద్ధానికి ఆ దేశ ప్రజల్లో అత్యధికుల నుంచిగానీ, ఐరాస నుంచిగానీ ఎలాంటి ఆమోదం లేదు. ఈ పోరులోని చట్టబద్ధతను కొందరు అమెరికా చట్టసభ సభ్యులే ప్రశ్నించారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత అంతర్జాతీయ మానవీయ చట్టాల పరంగా సాధించిన పురోగతిని ఈ కదనం దెబ్బతీస్తోంది. బలసంపన్నుడు ఏం చేసినా ఆమోదనీయమే అనే ఆటవిక న్యాయాన్ని ఇది పునరుద్ధరించింది. ఇరాన్‌పై యుద్ధం ఎందుకోసం, అసలు అది ఎవరి ఉన్మాదమన్న మౌలిక ప్రశ్న ఎదురవుతోంది. ట్రంప్ రెండోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టాక ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆరుసార్లు వాషింగ్టన్‌ను సందర్శించారు. ఆ సమయంలో ఇరాన్‌లో నాయకత్వాన్ని మార్చాలన్న తన అజెండాను అమలు చేసేందుకు ట్రంప్‌ను ఆయన ఒప్పించి ఉంటారన్నది బహిరంగ రహస్యమే. ఎందుకంటే, ఇరాన్‌లో అధికార మార్పిడి తన 40 ఏళ్ల కల అని నెతన్యాహు ఎప్పటినుంచో చెబుతున్నారు. గతంలో గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, ఇప్పుడు ఇరాన్... తనను సవాలు చేసే ఎవరినైనా తుడిచిపెట్టేసి ప్రాంతీయంగా ఒక ఆధిపత్య శక్తిగా ఎదగాలని ఇజ్రాయెల్ భావిస్తోంది.

నెతన్యాహు వికృత క్రీడ

ట్రంప్ విషయానికొస్తే, ఆయన యుద్ధ లక్ష్యం ఏరోజు కారోజు మారిపోతోంది. ఒకరోజు ఇరాన్‌లో అధికార మార్పిడి జరగాలంటారు. మరో రోజేమో టెహ్రాన్ నుంచి అణు ముప్పును పూర్తిగా నిర్మూలించడమే ధ్యేయమని చెబుతారు. ఇంకోసారి అమెరికా మిత్ర రాజ్యాలపై దాడి చేయకుండా ఇరాన్‌ను ముందుగానే నిలువరించడానికి ఇదంతా చేస్తున్నట్లు ప్రకటిస్తారు. దశాబ్దాలుగా అమెరికా మోపిన ఆంక్షలతో ఇరాన్ సతమతమవుతోంది. అది వెన్నుదన్నుగా నిలిచిన హమాస్, హెజ్‌బొల్లాల శక్తి క్షీణించింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం మాటల దాడి చేయడం తప్ప అమెరికాకు నిజంగా ముప్పు కలిగించే స్థితిలో ఇరాన్ లేదు. పైగా అది అణ్వాయుధాలు తయారు చేస్తున్న దాఖలాలేవీ లేవని అంతర్జాతీయ అణు శక్తి సంస్థ డైరెక్టర్ జనరల్ రఫాయెల్ మారియానో ఇటీవల వెల్లడించారు. దీన్నిబట్టి చూస్తే అమెరికా వాదనలో పస లేదని అర్థమవుతుంది. గతంలో ఇరాక్‌పై దండయాత్రకు దిగడానికి ముందు ప్రమాదకర ఆయుధాలున్నాయన్న ఆరోపణలే చేశారు. ఒక దేశంగా ఆవిర్భవించింది మొదలు ఇరుగు పొరుగు దేశాలు, ఇతర ముఠాల నుంచి ఎదురయ్యే ముప్పులను కాచుకోవడంపై ఇజ్రాయెల్ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ క్రమంలో ఇంటెలిజెన్స్, సైనిక సాంకేతికతల పరంగా అది గణనీయ పురోగతి సాధించింది. ఏళ్లుగా వెస్ట్‌బ్యాంక్, గాజాల్లో విరుచుకుపడుతూ తన సామర్థ్యాల్లో టెల్అవీవ్ మరింత రాటుదేలింది. కానీ, తన పౌరులకు శాంతియుత జీవనాన్ని అందించడం, పొరుగు దేశాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనాలన్న

## ఎస్ఎస్సి పరీక్షల్లో పేపర్ లీక్ కలకలం

## 9 మంది ఉపాధ్యాయుల సస్పెన్

మార్చ్ 19 వార్త నిర్భయం:

ఈ నెల 18-03-2026న నిర్వహించిన ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు2026 సందర్భంగా రెండవ భాష (హిందీ, తెలుగు) ప్రశ్నపత్రాలు పరీక్ష జరుగుతున్న సమయంలోనే సోషల్ మీడియాలో వైరల్ అయినట్లు గుర్తించారు. జడ్పి హెచ్ఎస్ ఆలూరు, జడ్పి హెచ్ఎస్ మెండోరా, గవర్నమెంట్ కాలేజ్ బోధన్ కేంద్రాల నుంచి ఈ లీకేజీ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ వ్యవహారాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పి. అశోక్ తీవ్రంగా పరిగణించారు. జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు జిల్లా విద్యాశాఖాధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బోధన్ సిబ్బందితో కలిసి నిర్వహించిన విచారణలో పర్యవేక్షణలో లోపాలు ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో పేపర్ వైరల్‌కు కారణమైన కింది 9 మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి పి. అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు.

సస్పెండ్ అయిన వారు:

బి. రాజేందర్, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేగావ్ (అలూరు మండలం)

టి. విజయ్ కుమార్, పాఠశాల సహాయకుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాచర్ల (అలూరు మండలం)

పి. ఉమెందర్, సెకండరీ గ్రేడ్ టీచర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెర్ధపల్లి (అలూరు మండలం)

ఎన్. సాగర్, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, డీకంపల్లి (అలూరు మండలం)

పి. మమత, ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ఆర్ఎస్పి (మెండోరా మండలం)

జి. రవీందర్, పాఠశాల సహాయకుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్గటూర్ (మెండోరా మండలం)

చి. బుపతి, పాఠశాల సహాయకుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ఆర్ఎస్పి (మెండోరా మండలం)

కె. వేణు, పాఠశాల సహాయకుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంటకలాన్ (బోధన్ మండలం)

ఎ. శివానందరావు, పాఠశాల సహాయకుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్దుర్కల

## బాసర త్రిబుల్ ఐ.టీ విసిని వెంటనే తొలగించాలి

## తేజస్విని మృతికి రూ 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెలించాలి

### త్రిబుల్ ఐ.టీ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి (ఆల్.X.ఏ.డీ) సంపూర్ణ మద్దతు

### (A.I.S.B) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మార్చి 20 వార్త నిర్భయం : బాసర త్రిబుల్ ఐ.టీ ఇంచార్జి వీసిని వెంటనే తొలగించాలని (ఆల్.x.ఏ.డీ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో పి.యూ.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న అమ్మాయి తేజస్వీని మరణం యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంతోనే జరిగిందని,నిత్యం ఆత్మ హత్యలు,అనారోగ్య సంబందిత కారణాలు ఉన్న పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, విద్యార్థులకు సరిపోయే ప్యాకల్టీ లేదని,వైద్య సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రశ్నించే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, యూనివర్సిటీలో అవినీతి పెరుకపోతుందని తెలిపారు.గత కొన్ని సంవత్సరలుగా మెస్ కాంట్రాక్ట్ ఒక్కరికే అప్పగించడం వంట పాత్రల కొనుగోళ్లలో కోట్ల రూపాయలు దుర్వి నియోగం చేశారాని ఆయన అన్నారు. మెయింటెన్స్,అనేక పనులలో అవకతవకలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరపాలని,విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న,నిర్లక్ష్యం బాధ్యతలేని విసిని,వో.ఎస్.డీ ని వెంటనే తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వంని కోరారు...

## ఏదుల మండల ప్రజలందరికీ శ్రీ పరభావ

## నామ సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు

### అనంతపురం గ్రామం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు టోర్నమెంట్

### మొదటి బహుమతి 20000 పందెం సుఖేందర్రెడ్డి అందజేత



ఏదుల మండలం మార్చి 20( వార్త నిర్భయం ) ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న కబ్బడి పోటీలు ఉగాది పండుగ సందర్భంగా నిన్న ఈరోజు ఏదుల మండలం అనంతపురం గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతి.ఎదుల మండల కాంగ్రెస్.నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి20వేల రూపాయలు ప్రకటించడం జరిగింది. ప్రకటించిన విధంగా గెలిచిన మొదటి జట్టుకు 20వేల రూపాయలు బహుమతి అందజేయడం జరిగింది కొన్ని అనివార్య కారణాలవల్ల సుఖేందర్ రెడ్డి రాలేకపోవడం వలన ఏదుల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మరియు పెద్దల సమక్షంలో బహుమతిని మొదటి ప్రైజ్ గెలుచుకున్న కంచిరావుపల్లి టీం కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్.గోపాల్పేట్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జానకిరామ్ యాదవ్. 11వ వార్డు మెంబర్ రాము యాదవ్. 12వ వార్డు మెంబర్ మల్లేష్ యాదవ్ రాజపురం రాముడు.కేత్మాల గోపాల్. గువ్వల హుస్సేన్ కుందేళ్ళ శేషయ్య.బొల్లె కృష్ణయ్య మరియు కావాలి బాలస్వామి గ్రామ యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారదులు.

## పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.



ఉప్పల్ మార్చి 20 (వార్తా నిర్భయం) ఉప్పల్ నియోజకవర్గం కమలానగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి తమను పరిచయం చేసుకున్నారు.కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తరఫున పరమేశ్వర్ రెడ్డి గారికి పలు వినతులు తెలియజేశారు దీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసుల సహకారంతో ముందుకు సాగాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కమలానగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథ్ ,ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి ,కోశాధికారి వెంకటకృష్ణయ్య ,సంయుక్త కార్యదర్శి నమ్ము ల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పార్థసారథి, ముఖ్య సలహాదారులు రాజేశ్వర్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు సురేష్, కాలనీవాసులు మురళి పంతులు, సత్య తదితరులు పాల్గొన్నారు

## ఎడపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ

## పాఠశాలలో విద్యార్థుల కోసం భోజన శాల ప్రారంభం





ఎడపల్లి మార్చ్ 20 వార్త నిర్భయం :పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు భావితరాలకు బాసటగా నిలువాలని సమాజానికి సేవ చేసే భాగ్యం కల్పించుకోవాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత తెలుగు ఆంగ్ల మధ్య పాఠశాల ఆవరణంలో సుమారు 18 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన భోజన శాల ((డార్మెంట్ ) గది ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభయ పౌండేషన్, ఎడపల్లి వాస్తవాలు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో భోజనశాల గది నిర్మాణ పనులు పూర్తయి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెతికి తీసేందుకు పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా గొప్పది అన్నారు. అలాగే పాఠశాలలో కావలసిన మౌనిక సౌకర్యాలు సదుపాయాలు పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం సంతోషినియమన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి మార్కులు తెచ్చుకోవాల న్నారు. ముఖ్యంగా పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నిరంతరం తమ వంతు సేవలందించడం అభినందనీయం అన్నారు. అభయ ఫౌండేషన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ అన్నారు. భోజన శాల గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను సూచించారు. అనంతరం ఉగాది పండగ పర్వదినం విశిష్టతను ఆయన ప్రసంగంలో వినిపించారు. అనంతరం భోజనశాల లో విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాద వితరణనిర్వహించారు ప్రజా ప్రతినిధులతో పాటు విద్యార్థులతో

## హనుమాన్ స్వాములకు మహాబీక్ష నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి






బోధన్ పట్టణం మార్చి 20 వార్త నిర్భయం : బోధన్ పట్టణంలోని(శక్కర్ నగర్ )లో హనుమాన్ స్వాముల మహాబిక్ష కార్యక్రమం లో పాల్గొన్న విశ్వ హిందూ పరిషత్, జాతీయ అధికార ప్రతినిధి ఐతీ రావినూతుల శశిధర్ గారు. ఈసందర్భంగా హనుమాన్ స్వాముల మాల ఆధ్యాత్మికత తో పాటు ధర్మం వైపు నడిపించే దిశగా ప్రేరణ ఇస్తుందని అన్నారు. బోధన్ చారిత్రాత్మక నగరమని, ఏకచక్ర పురమని, హైందవ సాంస్కృతిక వైభావానికి పేరు గాంచిందని, పాండవులు నడా యాడిన స్థలమని అన్నారు. అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బోధన్ లోని వంద స్థంబాల నిర్మాణానికి స్వాముల సంకల్పం, ఆశీర్వాదం అవసరమాని, ఎన్ని ఆటంకాలైన వంద స్తంభాల గుడి నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమం లో 400 మంది హనుమాన్ స్వాములు వివిధ వర్గాల ప్రజలు న్యాయవాదులు పెద్ద ఎత్తున యువకులు, మహిళలు, వి హెచ్ పి విభాగ్ కన్వినర్ కృష్ణ పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ని ప్రారంభించిన కలెక్టర్

## చాహత్ వాజ్పేయి, ఎమ్మెల్యేలు నాయిని. నాగరాజు ...





వరంగల్. ప్రతినిథి మర్చి 20 (వార్త నిర్భయం) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా హన్మకొండ కేయూ క్రాస్ రోడ్డు నుండి వివేక్ నగర్ వరకు రోడ్లు & భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.45 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన ఆధునిక సెంటర్ లైటింగ్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ వాజ్పేయి గార్లతో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు వేగం పెరిగిందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు.హన్మకొండ నగరంలో రహదారుల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్, డ్రైనేజీ వంటి ప్రాధాన్య అంశాలపై దశలవారీగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భద్రత కల్పించేందుకు సెంటర్ లైటింగ్ ఎంతో కీలకమని, ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు భారీగా ఉపయోగం చేకూరుతుందని అన్నారు.ఇప్పటి వరకు వెలుతురు సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఈ లైటింగ్ ఏర్పాటు వల్ల సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రమాదాల నివారణతో పాటు నగర సౌందర్యం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రజా పాలనప్రగతి పథం" లక్ష్యంతో ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తోందని, ఎక్కడా అభివృద్ధిలో వెనుకబాటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి హన్మకొండను ఆధునిక నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రజల సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు...స్థానిక ప్రజలు సెంటర్ లైటింగ్ ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభు త్వానికి మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానికనాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది కవి సమ్మేళన.



హైదరాబాద్ మార్చి 20 (వార్తా నిర్భయం)

పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో ఉదయసాహితి సాహిత్య వికాస వేదిక ఆధ్వర్యంలో ట్రినిటీ డిగ్రీ కళాశాల సమావేశమందిరంలో పరాభవనామ సంవత్సర ఉగాది నూతన సంవత్సరం సందర్భం గా గురువారం సాయంత్రం సంస్థ అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన ఉగాది కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు ముప్పై మంది కవులుకవయిత్రు లు తమ కవితాగానం చేశారు,

పరాభవనామ సంవత్సరంపై కవితా గానం చేసిన రొంపికుంట గ్రామవాసి ప్రముఖ కవి రచయిత జర్నలిస్టు కూచన మల్లయ్య మహర్షికి మెమోంటొ ప్రశంసా పత్రం యిచ్చి శాలువతో సత్కరించి అభినందించారు ఈకార్యక్రమంలో ఉదయసాహితి ప్రధాన కార్యదర్శి వెగ్గలం ఉష అభ్యుదయ రచయితల సంఘం రచయితలు వేల్పుల నారాయణ ఏలేశ్వరం వెంకటేశ్వర్లు కవులు రాకుమార తూము నర్సయ్యకనుకుంట్ల వెంక టేశ్వర్లు బ్రాహ్మండ్లపెల్లి రవిచంద్రాచారి నూనె రాజేశం బియ్యని తిరుపతి మాచర్ల మల్లేష్ గుండుర మణయ్య బాలసాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీ లకు తగ్గిన బడ్జెట్



**ఆరు గ్యారంటీలకు రూ.50,713 కోట్ల కేటాయింపు....**

**గతేడాది కంటే రూ.5,368 కోట్ల మేర తగ్గిన నిధులు.**

హైదరాబాద్ మార్చి 20 (వార్త నిర్భయం) తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారంటీల' అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది.సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన ఈ బడ్జెట్‌లో కేవలం ఆరు గ్యారంటీల కోసమే మొత్తం రూ.50,713 కోట్లు కేటాయించడం గమనార్హం.

అయితే, ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే.. గత ఏడాది ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో రూ.56,084 కోట్లు కేటాయించగా, ఈసారి మాత్రం రూ.50,713 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. దీంతో ఈ ఏడాది ఆరు గ్యారంటీల అమలుకు రూ.5,371 కోట్ల మేర నిధులు తగ్గాయి. ప్రస్తుతం ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

## కారు అద్దం పగలగొట్టి రూ. 3 లక్షల అపహరణ



బోధన్ మార్చ్ 20 వార్త నిర్భయం : బోధన్ పట్టణంలో పట్టపగలే జరిగిన భారీ దొంగతనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, హరిబాబు అనే వ్యక్తి కెనరా బ్యాంక్ నుండి డ్రా చేసిన రూ. 3 లక్షల నగదును తన కారు డాష్‌బోర్డులో పెట్టి, పని నిమిత్తం గోశాల సమీపంలోని యూనియన్ బ్యాంక్ వద్ద కారు నిలిపి లోపలికి వెళ్లారు. కేవలం పది నిమిషాల వ్యవధిలోనే గుర్తుతెలియని దుండగులు కారు అద్దాన్ని పగలగొట్టి ఆ నగదుతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ హెచ్ వో వెంకటనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టగా, జన సంచారం ఉన్న ప్రాంతంలో ఇలాంటి తెగింపుతో కూడిన దొంగతనం జరగడం పట్ల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బడ్జెట్‌లో బీసీల గొంతు కోశారు..

## రూ. 20 వేల కోట్ల బడ్జెట్ ఏమైంది?

### ~~గంగుల కమలాకర్.~~



హైదరాబాద్ మార్చి 20 (వార్త నిర్భయం) తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, ప్రభుత్వం బీసీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. గతంలో బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఈ బడ్జెట్‌లో వారిని మోసం చేసిందని ఆరోపించారు.బీసీలకు కేటాయించాల్సిన రూ. 20 వేల కోట్ల బడ్జెట్ ఏమైంది? అని గంగుల ప్రశ్నించారు. కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించి బీసీల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన బీసీ ఆత్మగౌరవ భవనాల భూములను ప్రస్తుత ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా అబద్ధాలు చెబుతోందని గంగుల కమలాకర్ విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని ఇంతకు ముందు ఒక మంత్రి చెప్పారని, ఇప్పుడు మాత్రం కేసీఆర్ హయాంలో కార్డులు ఇవ్వలేదని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేశారని... ఇది ప్రజల చెవిలో పువ్వు పెట్టడమే అని విమర్శించారు.

## బడ్జెట్లో విద్యార్థులకు గారడి లెక్కలు

**తెలంగాణ బడ్జెట్ 202627 విద్యార్థుల సంక్షేమంపై మితమైన దృష్టి,**

**పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ పై నిర్లక్ష్యం,**

**జె ఎన్ టి యు హెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యకారులు**

**ఎరవెల్లి జగన్.**



హైదరాబాద్ మార్చి 20 (వార్త నిర్భయం)

యూనివర్సిటీలలో పరిశోధనలు పట్టించుకోనని రాష్ట్ర ప్రభుత్వం. జె ఎన్ టి యు హెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యకారులు ఎరవెల్లి జగన్. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీర్చే స్థాయిలో లేదని బడ్జెట్ పైన తెలంగాణ రాష్ట్ర ఉద్యకారుడు, జె యు టి యు హెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అన్నారు.

ప్రభుత్వం విద్య మరియు ఆరోగ్య రంగాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ముందుగానే ప్రకటించింది కానీ విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్, కొత్త కోర్సులు, టెక్నాలజీ ఆధారిత బోధన ఏఐ ట్యూటర్లు వంటి) ప్రవేశపెట్టే దిశగా చర్యలు కనిపిస్తున్నాయి. అయితే, గత బడ్జెట్లలో విద్యకు కేటాయించిన నిధులు మొత్తం బడ్జెట్‌లో కేవలం 79% మధ్య మాత్రమే ఉండటం గమనార్హం. కనీసం 18% వరకు పెంచాలని అన్నారు ఇక విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ఆలస్యం ఇంకా పెద్ద సమస్యగానే ఉందని వాపోయారు.మొత్తం మీద, ఈ బడ్జెట్ విద్యార్థులకు కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, దీర్ఘకాలిక అభివృద్ధి కోసం మరింత బలమైన పెట్టుబడులు అవసరమని తెలియజేశారు ఇదే పెద్ద సమస్యతెలంగాణ ఎడ్యుకేషన్‌కు ది79% మాత్రమే ఇస్తోందిఇతర రాష్ట్రాలు 1520% ఇస్తున్నాయి.బీహార్ ది21%తెలంగాణ ది9% "ప్రాధాన్యం" అంటున్నారు కానీ డబ్బు మాత్రం తక్కువ.అదేవిదంగా స్కీమ్స్ ఉన్నాయి కానీ వ×వఎౖఅశీఅ బలహీనంగా ఉందిస్కాలర్‌షిప్‌లు ఆలస్యంఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్.బడ్జెట్‌లో announce ' groundýË delay.అదేవిదంగా కొత్త ఉుంఝుం ఉన్నాయి కానీ core problems untouchedAI tutors,టీచర్ shortage ఉందికాలేజీల్లో faculty లేదు.అదేవిదంగా యూనివర్సిటీలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది, ఖాళీలు ప్రొపెసర్ల భర్తీకి శూన్యం, పరిశోధనల ఊసే లేదు.ఉస్మానియా యూనివర్సిటీ వెయ్యి కోట్లు స్వాగత్తిస్తాం కాన జే ఎన్ టి యుహెచ్ అనుబంధ కళాశాల సంగతి ఏంటి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకైక టెక్నాలజీ యూనివర్సిటీ యూనివర్సిటీ ఆఫిలేటెడ్ ప్రయివేట్ కాలేజీలు రాష్ట్ర మొత్తం ఉన్నాయి, లక్షలో విద్యార్థులు ఉన్నారు ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కి మీరు కేటాయించిన బడ్జెట్ ఎంత అని ప్రశ్నించారు, రియంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండటం వల్ల ఎస్సి, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ఓబీసీ విద్యార్థులు విద్యకు దూరం ఆయె అవకాశం ఉందన్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బేషరుతుగా ఈ బడ్జెట్ లోనే యూనివర్సిటీల సంక్షేమం మరియు సమస్యలపై ఎక్కువ నిధులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి:

### ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.



చిన్న చింతకుంట మార్చ్ 20 వార్త నిర్భయ ఉగాది పండుగను పురస్కరించుకొని చిన్న చింతకుంట మండలం లోని శ్రీ కురుమూర్తి స్వామి ప్రాంగణంలో ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం లో ఎమ్మెల్యే జి, కవిత మధుసూదన్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి ప్రాంగణంలో నూతన పంచాంగంను ఆలయ అర్చకులు అన్ని రాశులపై విషాధికరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి దంపతులు, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి తో పాటు భక్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పరాభవ నామ సంవత్సరం అందరికీ సుఖసంతోషాలను, అష్ట ఐశ్వర్యముల ను, అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచ్ లు, దేవస్థానం పాలకమండలి సభ్యులు, భక్తజనులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో రెడ్డి వర్సెస్ బీసీ చిచ్చు.

**రేవంత్ రెడ్డి హెచ్చరికలు.. సద్దుమణిగేనా?**

**మహేష్ గౌడ్ నాయకత్వంపై నమ్మకం లేదా?**

**ఢిల్లీ దాకా వెళ్ళిన సెగ.. కోమటిరెడ్డి యూ-టర్న్.**

హైదరాబాద్ మార్చి 20 (వార్త నిర్భయం)

తెలంగాణ కాంగ్రెస్‌లో వర్గ పోరు కొత్త మలుపు తిరిగింది. ఇప్పటి వరకు నాయకుల మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు, ఇప్పుడు ఏకంగా సామాజిక వర్గాల మధ్య చిచ్చుకు దారితీశాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఒక చిన్న వ్యాఖ్య, పార్టీలో అగ్రవర్ణ వర్సెస్ బీసీ వివాదాన్ని రాజేసింది. జగ్గారెడ్డిని ఉద్దేశించి ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తాం అని కోమటిరెడ్డి అనడం.. ప్రస్తుత పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సామర్థ్యాన్ని ప్రశ్నించడమేనని బీసీ నేతలు మండిపడుతున్నారు.

### మహేష్ గౌడ్ నాయకత్వంపై నమ్మకం లేదా?

బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీ వరుస విజయాలను అందుకుంటోంది. ముఖ్యంగా ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం, అలాగే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 2,600 పైగా సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకోవడం ఆయన నాయకత్వానికే దక్కుతుందని బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు గుర్తు చేస్తున్నారు. ఇంతటి సానుకూల ఫలితాలు వస్తున్న తరుణంలో, పీసీసీ మార్పు ప్రస్తావన తేవడం వెనుక బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే కుట్ర ఉందని ఈరవత్రి అనిల్ వంటి నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

### ఢిల్లీ దాకా వెళ్ళిన సెగ.. కోమటిరెడ్డి యూ-టర్న్

ఈ వివాదం కాస్తా చినికి చినికి గాలివానలా మారి ఏఐసీసీ పెద్దల వరకు చేరింది. రాష్ట్ర కేబినెట్ మంత్రులు, సీనియర్లు బహిరంగంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని అధిష్ఠానం సీరియస్ అయినట్లు సమాచారం. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. తాను జగ్గారెడ్డిని కేవలం రంజాన్ ఏర్పాట్ల విషయంలోనే అభినందించానని, మహేష్ గౌడ్ తన మిత్రుడని, ఆయన నాయకత్వాన్ని తక్కువ చేయడం తన ఉద్దేశం కాదని చెప్పుకొచ్చారు. అయితే, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిపోయింది.

### రేవంత్ రెడ్డి హెచ్చరికలు.. సద్దుమణిగేనా?



అసెంబ్లీ సమావేశాల వేళ ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవాల్సిన సమయంలో, సొంత పార్టీలోనే ఈ రచ్చ జరగడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తలనొప్పిగా మారింది. సీఎల్పీ సమావేశంలోనే ఆయన మంత్రులకు, ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండండి, పార్టీ లైన్ దాటవద్దు అని క్లాస్ పీకారు. అయినప్పటికీ, ఈ సామాజిక సమీకరణాల రచ్చ ఇప్పుడప్పుడే సద్దుమణిగేలా కనిపించడం లేదు. బీసీ నేతలు తమ నాయకత్వాన్ని కాపాడుకునేందుకు ఏకమవుతుండగా, అగ్రవర్ణ నేతలు తమ పట్టు కోసం ప్రయత్నిస్తుండటం కాంగ్రెస్ లో ఆసక్తికరంగా మారింది.

## యువజనోత్సవాల గోడపత్రికను డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి ఆవిష్కరించారు.

వరంగల్. ప్రతినిధి మర్చి 20 (వార్త నిర్భయం) షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువజనోత్సవాల భాగంగా రూపొందించిన గోడపత్రికను వరంగల్ లోని పోచమ్మ మైదాన్, రాణి రుద్రమదేవి విగ్రహం కేంద్రంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మార్చి 23, 24 తేదీలలో "డ్రగ్స్‌కు నో స్పోర్ట్స్‌కు యెస్" అనే నినాదంతో యువజనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యువజనోత్సవాలలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవుల-గాయకుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రముఖుల సందేశాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. భవిష్యత్తు తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.భగత్ సింగ్ కలలుగన్న సమసమాజంకుల, మత భేదాలు లేని, ధనిక-పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమాజ నిర్మాణంనేటికీ సాధించాల్సిన లక్ష్యమని తెలిపారు. కానీ నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి, క్రీడలు మరియు సృజనాత్మక కార్యకలాపాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని, సెక్యులర్ మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ద్వారానే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు,




ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కు సుధీర్, విజయ్, రాజు, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, యువతలో చైతన్యం నింపేలా సాగింది.

## ఉగాది పునస్కరించుకొని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు

**చెన్నారం గ్రామం ఎద్దుల బండ పోటీలు నిర్వహించారు**



ఏదుల మండలం మార్చి20 (వార్త నిర్భయం) ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న బండల పోటీ చెన్నారం గ్రామంలో గత రెండు రోజుల నుంచి ఉగాది పండుగ పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి సేద్యపు ఎద్దుల బండ పోటీలు మరియు ఎద్దుల బండ్లు గిరుక పోటీలు నిర్వహించారు బండ లాగుడు పోటిలో మొత్తం 7 జతల ఎద్దులు పాల్గొనగా 20 నిమిషాల సమయంలో గోపాల్ పేట్ గ్రామ ఉంద్యాల విష్ణు ఎద్దులు 4500 ఫీట్లు దూరం బండ లాగి మొదటి స్థానంలో నిలిచాయి. చెన్నారం గ్రామ నాగిరెడ్డి ఎద్దులు 3952 ఫీట్లు దూరం బండ లాగి రెండవ



స్థానంలో నిలిచాయి. పోలికపాడు గ్రామానికి చెందిన రామచంద్రయ్య. ఎద్దులు 3284 ఫీట్లు దూరం బండ లాగి 3వ స్థానంలో నిలిచాయి. రేమద్దుల గ్రామానికి చెందిన పెద్ద బాలయ్య ఎద్దులు 2569 ఫీట్లు దూరం బండ లాగి నాలుగవ స్థానంలో నిలిచాయి ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజురెడ్డి, మాజీ సర్పంచ్లు రమేష్ యాదవ్, దొడ్ల రాములు, మైనారిటీ నాయకులు అబ్దుల్ మహమూద్,రైతు సంఘం మండల నాయకులు అర్జున్ రావు, వార్డు సభ్యులు ఆకుల రాములు, స్వామి,కిష్టరాజు, గిరి బాబు, ధనుంజయ్, గోపాల రవి, జట్టి తిరుపతయ్య, అదే విధంగా మాజీ ఎంపిటిసి బంకల శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రామచందర్, బందెల శ్రీనివాస్ రెడ్డి, కమిటీ నిర్వాహకులు నాగ మల్లయ్య, దేవరాజ్, రామకృష్ణ, శివుడు, బత్తుల సంజీవ, నెంబర్ సాయిలు, నరేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయం పనిలో నాణ్యత పాటించాలి. కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ఏదుల రేవేల్లి మండలాలు నూతనంగా నిర్మించిన తాసిల్దార్ కార్యాలయల పనులు పరిశీలించారు**

ఏదుల మండలం మార్చి 20 (వార్త నిర్భయం)

రేవెల్లి తాసిల్దారు కార్యాలయం పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు శుక్రవారం ఏదుల రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన తాసిల్దార్ కార్యాలయం పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదుల రేవల్లి మండలాల్లో తాసిల్దార్ కార్యాలయ ను నూతనంగా నిర్మించిన భవనాలను షర్ట్ చేసి అక్కడ నుంచి ప్రజలకు సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు నూతన భవనంలో ఫర్నిచర్ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు త్వరలోనే కార్యాలయల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వించనట్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సేవలు అందేలా నూతన కార్యా లయం లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు రేవల్లి తాసిల్దారు కార్యాలయానికి వెళ్లడానికి అంతర్గత సిసి రోడ్లు ప్రజలు నిలువు స్థలం నీటి వసతి పూర్తి చేయాలని తాసిల్దార్ సరస్వతి వినతి మేరకు పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యా లయం లో రేవల్లి తాసిల్దార్ సరస్వతి ఏదుల తాసిల్దార్ మల్లి కార్జున్ ఆర్ ఐ పవన్ శంకర్ సిబ్బంది రాజేష్. భరత్ పాల్గొన్నారు



## దూపెల్లి గ్రామం రెంజల్ మండలంలో జడ

## కొప్పులో కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్



రెంజల్ మండల్ మార్చ్ 20 వార్త నిర్భయం :

ఉగాది పండుగ పురస్కరించుకొని దుపెల్లి గ్రామం రెంజల్ మండలంలో భక్త ఆంజనేయస్వామి హనుమాన్ మందిరంలో జరిగిన జడ కొప్పు కార్యక్రమంలో గౌరవనీయులు నిజాంబాద్



పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్., గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపి స్తున్న జూపల్లి గ్రామ అభివృద్ధి కమిటీకి అదేవిధంగా భక్తిశ్రద్ధ లతో కోలాటల్లో అంగరంగ వైభవంగా జడ కొప్పు ఆడుతున్న



సభ్యులకు పోలీస్ కమీషనర్ గారు అభినందిం చినారు. ఇట్టి కార్యక్రమంలో బోధన్ ఎ.సి.పి శ్రీ శ్రీనివాస్ , రెంజల్ ఎస్.ఐ శ్రీ చంద్రమోహన్ , దూపల్లి గ్రామ సర్పంచ్ ధనుర్ నరసవ్వ సాయి రెడ్డి , ధూపెల్లి గ్రామ ఎక్స్ సర్పంచ్ భూమారెడ్డి , ఎక్స్ సొసైటీ చైర్మన్, గ్రామ అభివృద్ధి సభ్యులు బాబన్న లింగం మహేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.